# మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వార్షిక నివేదిక

మన దేశంలో పట్టణీకరణ, నగరీకరణ పెద్దఎత్తున కొనసాగుతున్న నేపథ్యంలో పౌర, పాలక వ్యవ స్థ కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నది. తెలంగాణలో జనాభా 43 శాతానికి పెరిగి పట్టణాలలో కేంద్రీకృతమైంది. దీంతో పట్టణాల మౌళిక వసతుల కల్పనలో వినూత్నమైన పద్ధతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మొత్తం పట్టణీకరణలో సానుకూలమైన ప్రగతి వేగంగా విస్తరిస్తుంది. ఆర్థికాభివృద్ధి సహా పట్టణీ కరణ వల్ల వచ్చే సానుకూల ఫలితాలను ప్రజానుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉన్నది.

హైదరాబాద్ మహా నగరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్న తరుణంలో సామాజికంగా, భౌతికంగా కలిపించే మౌళిక వసతులకు ఎంతో చేయూత నిస్తున్నది. ఈ కారణం వల్ల అనేక పట్టణాభివృద్ధి సంస్థలు ప్రణాళికా బద్ధంగా భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా మారుతున్నాయి.

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, క్రియాశీలకంగా నిలిచే శాఖ :**

వీటిలో రాష్ట్ర స్థాయిలో ముఖ్యమైనవి సిడిఎంఎ, పిహెచ్ఎంఈడి, డిటిసిపి, టియుఎఫ్ఐడిసి, యుఎ న్‌బిఎస్‌లు ఉన్నాయి. క్షేత్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి ప్రజా ప్రతినిధుల సంప్రదింపులతో ఈ శాఖ పనిచే స్తుంది. ఈ శాఖ పనితీరుతో ప్రజల భాగస్వామ్యం చాలా ప్రముఖమైనది. 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ఎంఎయుడి శాఖ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి పురోగమి స్తుంది.

**రాష్ట్రంలో 2017-18 సంవత్సరానికి మున్సిపల్ శాఖ తీసుకున్న ముఖ్యమైన చర్యలు :**

- తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ చట్టాలలో కొత్తగా 68 పట్టణ స్థానిక సంస్థలు రూపొందించారు. తద్వారా సుమారు 1.43 కోట్ల జనాభా పట్టణ ప్రాంతాలకు చేరింది.
- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ 171 సంస్కరణలు అమలు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం వ్యాపార సరళీ కరణ సంస్కరణలకు ఇవి ఎంతగానో దోహదం చేశాయి.
- హైదరాబాద్ మెట్రో రైల్‌ను గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన విషయం తెలిసిం దే. ఇది. 30 కిమీల పొడవున విస్తరించి ప్రయాణీకులకు సేవలను అందిస్తున్నది. మిగిలిన పనుల న్ని ఈ సంవత్సరం శరవేగంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇంతే కాకుండా రెండవ దశలో ఎయిర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో కారిడార్‌ను విస్తరించడానికి చర్యలు తీసు కుంటుంది.
- ఈ ఏడాది ఏప్రిల్ 2018లో మేడ్చల్ దగ్గరలోని కండ్లకోయ జంక్షన్ నిర్మాణం పూర్తయి ప్రయాణా నికి అందుబాటులోకి రావడంతో 158 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పూర్తి స్థాయిలో అందుబా టులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టు 2006లో ప్రారంభమై నేటి రాష్ట్ర ప్రభుత్వ హాయాంలో పూర్తయింది.

అయితే 1.10 కిమీల మేరకు మిగిలిపోయిన రింగ్ రోడ్ నిర్మాణం 2017లో పూర్తయింది. దీనికి గాను ఖర్చుచేసిన వ్యయం రూ. 125 కోట్లు. రవాణా సంబంధిత పథకాలతో నిర్దిష్టమైన లక్ష్యాలతో హెచ్ఎండిఏ అనేక ప్రణాళికలను రూపొందించింది. అవుటర్ రింగ్ రోడ్డుతో పాటు సమీప పట్ట ణాలనన్నింటిని కలుపుకునే విధంగా వీటి రూపకల్పన జరిగింది.

- మున్సిపల్ బాండ్‌లను విజయవంతంగా జారీచేయడంలో జిహెచ్ఎంసి భారత దేశంలోనే రెండవ యూఎల్‌బిగా పేరుగాంచింది. ఈ మేరకు జిహెచ్ఎంసి అనేక వినూత్న పథకాలను అమలు చేయ డంలో ముందంజలో ఉన్నది. అందులో భాగమే 'మన నగరం' పథకం. ఈ సంస్థ అయా శాఖల మధ్య సమీకృత వ్యవస్థగా పనిచేస్తున్నది.
- ఈ శాఖ 2018-19 సంవత్సరానికి లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నది.
- ఎస్ఆర్‌డిపి (వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకం)లో భాగంగా కొత్త రహదారులను వాటికి అనుబం ధ రోడ్లను నిర్మించడానికి ప్రతిష్టాత్మక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. ఇవి 2017-18లో అమలులోకి రావడం వల్ల మెరుగైన ఫలితాలు వెల్లడవుతున్నాయి.
- రోడ్డు రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడానికి వివిధ శాఖలను సమన్వయం చేయడానికి ఒకే సంస్థను ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఇం దులో భాగంగా హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డిసిఎల్) ఏర్పా టైంది.
- ఈ సంస్థ ఒక నామూనా రవాణా వ్యవస్థగా రూపుదిద్దుకుంది. ఇందులో భాగంగా మిగతా ప్రాజక్టు లుకూడా సత్వర నిర్మాణ దశలో ఉన్నాయి.
- హైదరాబాద్ మహానగరంలోని వారసత్వ కట్టడాల పరిరక్షణ, పునరుద్దరణపై ప్రత్యేక దృష్టి సారించి ంది. ఇందులో భాగమే చార్మినార్, మొజంజాహీ మార్కెట్, కులీకుతుబ్‌షాహి సమాధుల రక్షణకు చ ర్యలు.
- యాబై ఏడు (57) కిమీ.ల పాటు సాగే మూసీ పరివాహక ప్రాంతం అభివృద్ధికి 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్' సంస్థ రూపకల్పన దశలో ఉంది.
- చెరువుల పునర్జీవన చర్యలు కూడా తీసుకున్నది. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ సంస్థలు కలిసి చెరి 20 చెరువులను అభివృద్ధి చేయడానికి నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఈ రెండు సంస్థలు ప రస్పరం సహకరించుకుంటాయి.
- నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో "టాకేఫ్" పేరిట శౌచాలయాల ఏర్పాటు.
- అత్యాధునిక బస్ షెల్టర్ల నిర్మాణం, అభివృద్ధినగరవ్యాప్తంగా విభిన్న స్థాయిలలో మొత్తం 826 బస్ షెల్టర్లు ఉన్నాయి. జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డ్‌లో చెత్త కప్పిపెట్టే చర్యలు.
- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు బలోపేతం. విపత్తు నిర్వహణ శాఖ ఏర్పాటు.

- నాలాలు, ఫుట్ పాత్‌ల ఆక్రమణల నిరోధానికి చర్యలు.
- అన్నపూర్ణ పథకంలో భాగంగా నగర వ్యాప్తంగా రూ. 5 భోజన విక్రయానికి 150 కేంద్రాల ఏర్పాటు.
- ప్రతి బస్తీలో మున్సిపల్ పరిధిలో 'బస్తీ దవాఖాన'ల ఏర్పాటు. వాటిని ఇతర ప్రాంతాలకు, మున్సిపల్ కార్పోరేషన్‌లకు విస్తరించేందుకు చర్యలు.
- రెవెన్యూ సమీకరణ పెరుగుదలకు ఆస్తిపన్నులు / వాణిజ్య ప్రకటనలు / ట్రేడ్ అనుమతులు.
- రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ చంద్రశేఖర రావు హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన ప్రత్యేక సహాయ నిధిలో భాగంగా ఆయా మున్సిపల్ కార్పోరేషన్‌లకు నిధులను కేటాయించడం జరిగింది. ఇందులో రూ. 300 కోట్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ (జిడబ్ల్యు ఎంసి), రూ. 100 కోట్లు కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లకు కేటాయించడమైంది. ఇవి 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి అమలులో ఉన్నాయి. ఈ నగరాలలో ఈ నిధులలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశలలో ఉన్నాయి. ఇదే విధంగా ఆ నగరాల విస్తరణకు ప్రజోపయోగ పనులకు నిధుల కేటాయింపు జరిగింది. తొలుత రూ. 2000 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థ (యూఎల్‌బి)ల ద్వారా సమీకరించి టియు ఎఫ్ఐడిసి ద్వారా పంపిణీ చేస్తారు.
- భవన నిర్మాణ అనుమతులు ఆన్ లైన్ ద్వారా ఇవ్వడానికి డెవలప్‌మెంట్ పర్మిషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు చేసి యుఎల్‌బి, యుడిఏలలో అమలు చేస్తున్నారు.
  సత్వర అనుమతుల కోసం 21 రోజుల కాలపరిమితిని విధించడమైంది. ఇంకుగాను తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడమైంది.
- అమృత్ పథకం సహకారంతో మిషన్ భగీరథను 10 పట్టణాలలో అమలు. ఇందుకు గాను ముందస్తు చెల్లింపు నమూనా (యాన్యూటీ మోడల్)లో భాగంగా 43 యుఎల్‌బి అమలవుతుంది. టిఎండిపిలో భాగంగా
- భువన్ ప్రణాళికలో భాగంగా కమిషన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ఆస్థులన్నింటిని జియోట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం ద్వారా అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. అందువల్ల పౌరసేవలకు, ఫిర్యాదుల సేకరణకు 'బడ్డీ యాప్'ని, ఈ ఆఫీస్, పట్టణ స్థానిక సంస్థలలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు సత్వర మార్పిడికి చర్యలు తీసుకోవడం వల్ల వనరుల సమీకరణ సులభతరమైంది. ఇంతే కాకుండా పారదర్శకత, బాధ్యత మరింత పెరిగింది.
- తెలంగాణ పట్టణ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరిత హారంలో భాగంగా పార్కుల అభివృద్ధి, చెట్ల పెంపుదల పథకాలను సత్వర అమలుకు చర్యలు తీసుకోవడమైంది. ఇంతే కాకుండా అవుటర్ రింగ్ రోడ్ ఇరువైపులా హెచ్ఎండిఏ మొదలు పెట్టిన చెట్ల పెంపక పథకం ఎంతో ప్రగతిని సాధించింది. హరిత హారంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో గ్రేట

ర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, (జిహెచ్ఎంసి), మున్సిపల్ కార్పోరేషన్లు, పట్టణ స్థానిక సంస్థలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఇంతే కాకుండా నగరం చుట్టూ వున్న పట్టణ అటవీ ప్రాంతాలను పునరుద్దరించడా నికి, పునర్జీవనానికి హైదరాబాద్ మున్సిపల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (హెచ్ఎండిఎ) అనేక చర్యలు చేపట్టాయి. దీనికి రాష్ట్ర అటవీ శాఖ సహకారం కూడా తీసుకుంటున్నాయి. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు పచ్చదనం పెంచడానికి రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ 'గ్రీన్ మాస్టర్ ప్లాన్'లో భాగంగా వివిద పథకాల రూపకల్పనకు కృషి చేస్తోంది.

- జలమండలి (హెచ్ఎండబ్ల్యుఎస్) మరుగుదొడ్ల శుభ్రత భౌతికంగా కాకుండా ఆధునిక యంత్ర పరికరాలను వినియోగానికి చర్యలు చేపట్టింది. 100 శాతం నీటి పంపుల నిర్మాణ పథకంలో భాగంగా రూ. 1/- కే నల్లా కనెక్షన్ల పథకం అమలుకు చర్యలు తీసుకున్నది. త్రాగునీటి అవసరాల కోసం గోదావరి జలాల పంపిణీ పథకంలో భాగంగా మొదటి దశ అమలుకు అంచనా వ్యయం రూ. 3,725 కోట్ల కేటాయింపు జరిగింది. నగరానికి మొత్తం 172 ఎంజిడిల పరిశుభ్రమైన తాగే నీరుని సరఫరా చేయడానికి నిర్ణయించాయి.
- మూడవ దశలో భాగంగా కృష్ణా జలాల పంపిణీ పథకం రూ. 1,670 కోట్ల పెట్టుబడితో 90 ఎంజిడిల పరిశుభ్రమైన నీటిని నగరానికి తరలించడానికి ప్రణాళికలు అమలవుతున్నవి. ఇందుకోసం హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుంటుంది. ఇందులో భాగంగా మినీ జెట్టింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నది. 'జలం-జీవం' అనే పథకం అమలు చేస్తూ నగర పౌరులలో నీటిని సంరక్షించే అవగాహనకు చర్యలు తీసుకుంది.
- డిటిసిపి సంస్థ 37 పట్టణ స్థానిక సంస్థలలో జిఐఎస్ మ్యాపులను పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తుంది. మరో 22 పట్టణ స్థానిక సంస్థల మ్యాపులు రూపకల్పనలో ఉన్నాయి. ఇవి డిసెంబర్ 2018లో పూర్తి కానున్నాయి. యాదగిరి దేవాలయ అభివృద్ధి సంస్థ (వైటిడిఏ) పరిది అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన నమూనా ప్రణాళిక ప్రతి సిద్దమైంది. అదేవిధంగా వేములవాడ దేవస్థానాన్ని (విటిడిఏ) కూడా మౌళికమైన ప్రతి రూపకల్పన జరిగింది. దీనిని దేవాలయ అభివృద్ధి సంస్థ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో వినియోగిస్తారు. తెలంగాణ మున్సిపల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్లో భాగంగా మొత్తం 17 పట్టణ స్థానిక సంస్థల్లో అమల్లో ఉన్న మాస్టర్ ప్లాన్లో మార్పులు, చేర్పులను చేపడతారు. మరో మూడు పట్టణ స్థానిక సంస్థలకు కొత్తగా మాస్టర్ ప్లాన్లను రూపొందిస్తున్నారు. 2018 ఆగస్టు లోగా 23 పట్టణ స్థానిక సంస్థల మాస్టర్ ప్లాన్లు తయారుకానున్నాయి. లేఅవుట్ నియంత్రణా పథకంలో భాగంగా దాదాపు 93,023 ధరఖాస్తులను స్వీకరించి అనుమతులను ప్రక్రియ పూర్తయింది. 2017-18 (హెచ్ఎండిఏ కాకుండా) సంవత్సరానికి గాను రూ. 342.65 కోట్లను సేకరించారు.
- కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కోసం తయారుచేసిన మాస్టర్ ప్లాన్ ప్రజలనుంచి సలహాలు, సూచనలు అందుకోవడానికి అందుబాటులో పెట్టారు.

- హెచ్ఎండిఏ, కుడా తో పాటు రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసింది.
- యాదగిరి పట్టణాభివృద్ధి సంస్థ,
- వేములవాడ పట్టణాభివృద్ధి సంస్థ
- శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ
- నిజామాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ
- సిద్ధిపేట పట్టణాభివృద్ధి సంస్థ
- స్థంబాద్రి పట్టణాభివృద్ధి సంస్థ
- సేవల నిర్వహణ, సమస్యల పరిష్కారానికి పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సామాజిక ప్రసార మాధ్యమాలను విస్తృతంగా వినియోగంలోకి తీసుకవచ్చారు. సిబ్బందిలో భాగమైన ప్రతి ఒక్కరు సామాజిక ప్రసార మాధ్యమాలలో భాగం పంచుకుంటున్నారు. దీనితో సిబ్బంది, అధికారుల మధ్య సమన్వయం పెరిగింది. ఇంతే కాకుండా ఎప్పటి కప్పుడు తలెత్తే పరిణామాలను ఆయా సామాజిక వర్గాలకు చేరవేయడానికి ఇది సమర్ధవంతమైన సహాయకారిగా ఉన్నది.
- స్మార్ట్ సిటీస్ మిషన్‌లో భాగంగా తెలంగాణలోని రెండవ నగరంగా కరీంనగర్ ఎంపికైంది. ఇందుకు గాను అమలు చేసే ప్రణాళికకు రూ. 1,878 కోట్లను మూడేండ్ల పాటు వినియోగిస్తారు. అంతకు ముందు స్మార్ట్ సిటీగా ఎంపికైన వరంగల్‌లో ఈ ప్రణాళిక పథకాలు శరవేగంగా అమలవుతున్నాయి.
- స్వచ్ఛ తెలంగాణలో భాగంగా పట్టణ స్థానిక సంస్థల్లో అమలు చేస్తున్న ప్రణాళికలతో బహిరంగ మల విసర్జన రహిత పట్టణాలుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే దిశగా రాష్ట్రం పయనిస్తుంది. చాలా వరకు పట్టణ స్థానిక సంస్థలు 2017-18 సంవత్సరానికి గాను ప్రత్యేక గుర్తింపు పొందాయి. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 'స్వచ్ఛ సర్వేక్షన్ - 2018' అవార్డును జిహెచ్ఎంసి పొందింది. నగరంలో స్వచ్ఛ తెలంగాణ పథకంలో భాగంగా వినూత్నమైన కార్యక్రమాలను ప్రారంభించింది.
- సిద్ధిపేట పట్టణము, బోడుప్పల్, ఫిర్జాదిగూడ వంటి మున్సిపల్ ప్రాంతాలకు కూడా 'సౌత్ జోన్ స్వచ్ఛ సర్వేక్షన్-2018'లో ఉన్నత ర్యాంకులు సాధించాయి. ఎఫ్ఎస్ఎం నియంత్రణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమీకృత ఎంఎస్‌డబ్ల్యూ కార్యాచరణను త్వరలో అమలు చేయనుంది. దేశంలోనే మొదటి సారి వరంగల్ నగరంలో 'మానవ విసర్జిత శుద్ధి కేంద్రం' 15వేల ఎల్‌పిడి సామర్థ్యంతో ఏర్పాటు చేశారు.
- పట్టణ స్థానిక సంస్థలలో, రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో 50 మైక్రాన్‌ల ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు చేపట్టింది.

- విద్యుత్ ఆదా కోసం పట్టణ స్థానిక సంస్థలలో వీధి దీపాలను, ఎల్ఈడీ దీపాలుగా మార్పిడికి సత్వ ర చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఈఈఎస్ఎల్ సంస్థలో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఉదా. 40.39 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ తగ్గించడం ద్వారా సంవత్సరానికి రూ. 115 కోట్లను ఆదా చేయగలిగింది.
- రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) రూల్స్, 2017 చట్టా న్ని ప్రకటన చేసింది.

**సమీకృత ప్రణాళిక – మార్గదర్శకాలు**

- రాష్ట్ర ప్రభుత్వం సమీకృత పట్టణాభివృద్ధికోసం కట్టుబడి ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తుంది. పట్టణ, నగరాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ కె. చంద్రశేఖర రావు రూ. 50వేల కోట్లను విడుదల చేశారు. ఇందుకోసం హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడానికి పై ప్రత్యేక దృష్టిని సా రించారు. ఇందులో భాగంగా మూడేళ్ల ప్రణాళిక అమలు చేయనున్నారు. వాహనాల రద్దీని నియం త్రించానికి నాణ్యమైన రోడ్ల ఏర్పాటు, భూగర్బ మురుగునీటి పారుదలను మెరుగు పరచడానికి ఒక సమీకృత ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. తాగునీటి వ్యవస్థ సమన్వయ గ్రిడ్‌లో భాగంగా వాటిని నిరంతరం సరఫరా చేయడానికి నిర్ణయించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా మరో రెండు అంతర్గత రింగ్ రోడ్డులను అభివృద్ధి చేస్తున్నది.
- పట్టణ స్థానిక సంస్థలలో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థను, రోడ్ల అనుసంధానం, పౌర సేవల వ్యవస్థను ప్రణాళికా బద్దమైన అభివృద్ధిని సాధించడానికి తగిన అధ్యయనాలు కొనసాగుతు న్నాయి. ఈ మేరకు సమీకృత పట్టణాభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వ సిద్ధం చేయనున్నది. ఈ ప్ర ణాళికలో 140కి పైగా ఉన్న పట్టణ స్థానిక సంస్థలను చేరుస్తారు. మే 2019 వరకు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేస్తారు.
- తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పట్టణ, నగరాల సత్వర అభివృద్ధికి తీసుకునే చర్యలు ఒక కొత్త శకాన్ని ప్రారంభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ భావిస్తున్నది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలువనున్నది. ప్రగతిశీలమైన పౌరజీవనానికి, ఆర్థిక అభివృద్ధికి, ఉపాధి రంగం విస్తరణకు ఈ ప్రణాళికలు దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది.